




TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 671 | మంగళవారం 30. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## వరంగల్ ఖిల్లాపై కాషాయ జెండా ఎగరాలి

- భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- పన్నెండేళ్ల మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి
- హనుమకొండలో భాజపా బూత్ అధ్యక్షుల సమ్మేళనం
- తెలంగాణ కల సాకారం కావడంలో భాజపా సహకారం
- ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సుష్మాస్వరాజ్ ఎంతో కృషి
- 'ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరగకుండా ప్రధాని మోదీ చర్యలు
- దేశంలోని 80 కోట్ల పేద కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్





# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ రద్దు

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరిశీలన
- రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో సభ వాయిదా
- రేపటి రైతు ఆశీర్వాద సభకు బదులుగా త్వరలోనే నిర్వహిస్తాం

చింతకాని : చింతకాని మండలంలోని జగన్నాథపురం వద్ద మంగళవారం నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పరిశీలించి, 30న జరగాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం అనుకూలించకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. రేపటి రైతు ఆశీర్వాద సభకు బదులుగా త్వరలోనే ఇదే ప్రాంతంలో రైతు భరోసా ఆత్మీయ సభ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సీపీ సునీల్ దత్, సుడా చైర్మన్ పూవాళ్ల దుర్గాప్రసాద్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడి

- అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బండరావిరాల గ్రామ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు
- సుమారు 15 గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో కలెక్టరేట్ ముట్టడి
- ప్రజా సంఘాల ప్రతినిధులు మద్దతు

## బెంగళూరులో అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారు అరెస్ట్

హైదరాబాద్: బెంగళూరులో తెలంగాణ ఈగల్ ఫోర్స్–ఎన్‌సీబీ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారు రాహుల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద 241 గ్రాముల ఎండీఎంఏ, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నైజీరియా నుంచి డ్రగ్స్ తెప్పించి ఏజెంట్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. గచ్చిబౌలి, షాద్‌నగర్ డ్రగ్స్ కేసుల్లోనూ రాహుల్ నిందితుడిగా ఉన్నాడు. మరోవైపు తెలంగాణలో 10 మంది డ్రగ్ పెడ్లర్లు, కొనుగోలుదారులను ఈగల్ గుర్తించింది.



## ముంబయిలో భారీ వర్షం..

- జలమయమైన రహదారులు
- నాలుగు గంటల్లోనే 100మిల్లీమీటర్ల వర్షం
- రైలు సర్వీసులకు అంతరాయం
- పలు చోట్ల ట్రాఫిక్ జామ్

## మూసీ ప్రాజెక్టు.. పరిహారం, పునరావాసంలో రాజీ లేదు



- తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- మూసీ ప్రాజెక్టుతో ఎవరికీ అన్యాయం జరగనీయబోదు
- మానవీయ కోణంలో భూసేకరణ చేయాలని అధికారులను ఆదేశాలు
- మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసంపై అధికారులతో మంత్రి సమీక్ష
- ఇళ్లు కోల్పోయేవారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు

## ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణది దేశంలో అగ్రస్థానం

- రెండు సీజన్లలో సుమారు 300 లక్షల మెట్రిక్?టన్నులు ఉత్పత్తి
- మిల్లింగ్ పరిశ్రమలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలుస్తోంది
- త్వరలో బియ్యం ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం
- ఫోర్టిఫెడ్ బియ్యంలో ఎనిమిది రకాల పోషకాలు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఈ బియ్యంలో విటమిన్ ఏ, విటమిన్ బీ1 నుంచి బీ 12, ఐరన్, జింక్ వంటి ఎనిమిది ముఖ్యమైన సూక్ష్మపోషకాలు



# ప్రచార వీడియోపై వివాదం

- బయటపెట్టిన వ్యక్తికి బెదిరింపులా?
- "రైతులు పేపర్లు చదవరు" అంటూ విర్రవీగుతున్న యూట్యూబర్?
- సోషల్ మీడియా ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారుల సూచన

**ఖమ్మం, జూన్ 29 (తెలంగాణ వాణి)**

సీడ్ ప్రచారాల పేరిట సోషల్ మీడియాలో జరుగుతున్న వ్యవహారాలపై వైరల్ వీడియో కలకలం రేపుతున్న వేళ, ఆ వీడియోను బయటకు తీసుకొచ్చిన వ్యక్తికి బెదిరింపులు వస్తున్నాయనే ప్రచారం రైతు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వీడియో బయటకు రావడంతో వివాదం మరింత ముదురగా మారినట్లు తెలుస్తోంది.

### వీడియో బయటపెట్టిన వ్యక్తికి ఒత్తిళ్లు?

సీడ్ ప్రచారాల వెనుక జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై బయటకు వచ్చిన వీడియోను సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేస్తున్న నేపథ్యంలో, ఆ వీడియోను వెలుగులోకి తీసుకొచ్చిన వ్యక్తిపై ఒత్తిళ్లు, హెచ్చరికలు వస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం రైతు వర్గాల్లో మరింత చర్చకు దారితీసింది.

### "రైతులు వార్తలు చూడరు" అంటూ ధీమా?

ఈ వివాదానికి కేంద్రబిందువుగా మారిన యూట్యూబర్ మాత్రం ఎలాంటి ఆందోళన లేకుండా వ్యవహరిస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. "రైతులు వార్తలు చూడరు.. పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చినా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు" అనే ధోరణిలో




మాట్లాడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. సోషల్ మీడియా ద్వారా ఏర్పడిన ప్రభావం కారణంగా సంప్రదాయ మీడియా కథనాలను కూడా తేలికగా తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రశాంతంగా యూట్యూబర్.. ఆందోళనలో రైతులు

పంటల విషయంలో నష్టపోయేది రైతు అయినప్పటికీ, ప్రచారం చేసిన వ్యక్తులు మాత్రం ఎలాంటి బాధ్యత లేకుండా ప్రశాంతంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల ఫలితాలపై ప్రశ్నలు తలెత్తినా, పంటలు విఫలమైనా, ప్రచార వీడియోలు చేసినవారిపై ఎలాంటి జవాబుదారీతనం లేకపోవడం గమనార్హం.

### యూట్యూబ్ ప్రచారాలను నమ్మొద్దు

సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికల ద్వారా వచ్చే విత్తనాల ప్రచారాలను గుడ్డిగా నమ్మవద్దని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. విత్తనాలను కొనుగోలు చేసే ముందు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించడం, స్థానికంగా సాగు చేసిన రైతుల అనుభవాలను తెలుసుకోవడం, క్షేత్రస్థాయి ఫలితాలను పరిశీలించడం అవసరమని చెబుతున్నారు. కేవలం వీడియోల్లో చూపించే దిగుబడులు, ఆకర్షణీయమైన మాటలు, ప్రచార హామీల ఆధారంగా పెట్టుబడులు పెట్టడం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### పెరుగుతున్న ఆందోళన

ఒకవైపు వైరల్ వీడియోలు, మరోవైపు బెదిరింపుల ఆరోపణలు, ఇంకోవైపు రైతులను ఆకర్షించే భారీ ప్రచారాలు.. ఈ పరిణామాలన్నీ ప్రస్తుతం మిర్చి రైతుల్లో ఆందోళనను పెంచుతున్నాయి. సోషల్ మీడియా ప్రచారాలపై పర్యవేక్షణతో పాటు, విత్తనాల ప్రమోషన్లకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని రైతు సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

## సోషల్ మీడియా దుష్ప్రచారాలు నమ్మొద్దు

### అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్




**మంచిర్యాల, జూన్ 29 (తెలంగాణ వాణి):**

తమ సంస్థ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని 'అంజనీపుత్ర' రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికల్లో తమ సంస్థపై వస్తున్న సోషల్ మీడియా దుష్ప్రచారాలు, నిరాధార ఆరోపణల నేపథ్యంలో ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ..డిజిటల్ వేదికల వెనుక దాక్కొని వ్యక్తిగత స్వార్థాలు, బ్లాక్మెయిలింగ్ ధోరణితో కొందరు సంస్థ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో తమ సంస్థకు పెరుగుతున్న ఆదరణ, మార్కెట్‌లో ఏర్పడిన విశ్వాసాన్ని చూసి కొందరు ఇలాంటి దుష్ప్రచారాలకు తెరలేపుతున్నారని పేర్కొన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాము ఎలాంటి రాజకీయ అండదండలు లేకుండా, కేవలం వినియోగదారుల నమ్మకాన్ని పెట్టుబడిగా తీసుకుని రియల్ ఎస్టేట్ రంగంలో ముందుకు సాగుతున్నామని గుర్రాల శ్రీధర్ వివరించారు. మంచిర్యాల జిల్లాతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, భూపాలపల్లి జిల్లాలు, అలాగే పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు.తమ సంస్థ చేపట్టే ప్రతి వెంచర్ చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ఉంటుందని, భూముల కొనుగోలు నుంచి రిజిస్ట్రేషన్ వరకు అన్ని ప్రక్రియలు పారదర్శకంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఖాతాదారుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న తమ సంస్థపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను ఏజెంట్లు, పెట్టుబడిదారులు, వినియోగదారులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.వినియోగదారుల విశ్వాసమే తమ బలమని, ఆ నమ్మకాన్ని కాపాడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంస్థపై ఉద్దేశపూర్వకంగా అసత్యపు ప్రచారాలు సృష్టించిన వారితో పాటు వాటిని వాస్తవాలు తెలుసుకోకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేస్తున్న వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇప్పటికే దుష్ప్రచారానికి పాల్పడుతున్న వ్యక్తుల వివరాలు సేకరించామని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. అలాగే మానవ హక్కులకు భంగం కలిగించడం, సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడం వంటి అంశాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి కోట్ల రూపాయల నష్టపరిహారం కోసం దావా వేయనున్నట్లు గుర్రాల శ్రీధర్ వెల్లడించారు.

## పెట్రోల్, డీజిల్ విక్రయాలపై ఆంక్షలు ఎత్తివేత

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో జూన్ 12న జారీ చేసిన తాత్కాలిక నియంత్రణ ఉత్తర్వులు
- జులై 1 ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి
- ఒక్కో కస్టమర్ లేదా వాహనానికి రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్ విక్రయించకుండా పరిమితి
- డీజిల్ ధర లీటరుకు రూ.40 అధికం కావడంతో పారిశ్రామిక అవసరాలకు డీజిల్





## సర్ ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం మరపెల్లి గ్రామంలో

**బోథ్,జూన్ 29( తెలంగాణా వాణి ప్రతినిధి):**
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మర్లపెల్లి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఫారమ్స్ ఇవ్వడం జరిగింది "సార్" గురించి ఓటు హక్కు గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్లపెల్లి ఉపసర్పంచ్ తలంపుల రమేష్,జిపిఓ పుష్పలత,బిఎల్ఓ జాదవ్ రాఘవేందర్,బిఎల్ఎ 2 లు వెంకటేష్ కిషన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, జూన్ : 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 68 ఫిర్యాదులు అందాయి. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులతో పాటు డాక్టరేట్ పొందిన కలెక్టరేట్ పరిపాలన అధికారిని ఎస్తేర్ వర్ణ ను జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల విభాగంలో 34 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, జూన్ : 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 34 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేరుగా స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓర్పుగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు, చట్టవ్యతిరేక చర్యలపై సమాచారం ఉన్న వెంటనే 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది సునీల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**మందమర్రి, జూన్ 29 (తెలంగాణ వాణి విలేకరి)**
కార్మికుల సమస్యల పరి ష్కా రం లో భాగంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి -తో 19వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశాన్ని సోమవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు.?ఈ సమావేశంలో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, రామకృష్ణపూర్ సెక్రటరీ అక్బర్ అలీ ఇతర ముఖ్య నాయ కులు పాల్గొని కార్మికుల సమస్యలను యాజమా న్యం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లా డుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలోనూ, ఉత్పత్తి ఉత్పాదకత సాధనలోనూ కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. సంస్థ కేవలం ఉత్పత్తి లక్ష్యాలకే పరిమితం కాకుండా, ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి అగ్రతాం బూలం ఇస్తుందని స్పష్టం చేశారు. గుర్తింపు కార్మిక సంఘం నాయకులు పలు సమస్యలను జి ఎం



దృష్టికి తీసుకు వెళ్లారు.?అన్ని క్యాంటీన్లలో ఉద్యో గులకు స్వచ్ఛమైన త్రాగు నీటి సౌకర్యం కల్పించాల ని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని 'టీ టైప్' క్వాటర్లకు తక్షణమే నల్ల టాప్ సీట్లను వేయాలని, మందమర్రి ప్రాంతంలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అలాగే జవహర్ నగర్ కాలనీలో డ్రైనేజీల వ్యవ స్థను మెరుగుపర చడంతో పాటు, కొత్త రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చిం చారు. యూనియన్ నాయకులు ప్రస్తావించిన సమస్యలపై జీఎం సాను కూలంగా స్పందించారు. అర్హత కలిగిన అన్ని పనులను యుద్ధప్రాతి దికన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులు, సంఘాలు అందించిన సహకారం అభినంద నీయమని, భవిష్యత్తు లోనూ ఇదే విధమైన సహకారం తో ముందుకు సాగాలని జీఎం కోరారు.?ఈ సమావేశంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, కేకేఓసీ ప్రాజెక్ట్ అధికారి రాంబాబు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం (పర్సనల్) అశోక్, డీజీఎం (ఐఈడీ) కిరణ్ కుమార్, ఏరియా వర్క్ షాప్ డీజీఎం (ఈ అండ్ ఎం) సురేష్, డీజీఎం (సివిల్) షేక్ మదీనా భాష, డీజీఎం ఏరియా స్టోర్స్ రవీందర్ , హెచ్ ఓ డి ఎస్ (ఎన్ పి సి) వెంక టేశ్వర్ రెడ్డి డి.వై.పి.ఎం విజయ్ సందీప్, సీనియర్ పి.ఓ కార్తీక్ ?యూనియన్ తరఫున ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ సీనియర్ అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేనిదే గ్రామంలోకి ప్రవేశం లేదు -- గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

- **ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ సాధ్యం**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జూన్ : 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన 'అరవై అలైవ్' కార్యక్రమానికి మద్దతుగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బట్టిసవర్గం గ్రామస్తులు ఆదర్శప్రాయమైన తీర్మానాలు చేశారు. జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మెట్పల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను కలిసి గ్రామసభలో ఆమోదించిన తీర్మానాల ప్రతిని అందజేశారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా గ్రామంలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వబోమని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. హెల్మెట్ విని



యోగాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను పూర్తిగా అరికట్టాలని నిర్ణయించారు. అదేవిధంగా గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని, గంజాయి సహా ఎలాంటి మాదకద్రవ్యాలకు గ్రామంలో తావు ఇవ్వకుండా మాదకద్రవ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు మరో కీలక తీర్మానం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజ శ్రేయస్సు కోసం ఇటువంటి తీర్మానాలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. 'అరవై అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తే అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అలాగే మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబాలు, సురక్షితమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు. బట్టిసవర్గం గ్రామం తీసుకున్న ఈ నిర్ణయాలు జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని, ప్రతి గ్రామం రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

**నిర్మల్, జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాం ల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫాం లు అందివ్వాలని అన్నారు. బిఎల్ఓ లు మాత్రమే ఫాం లు పంపిణీ చేయాలని, ఫాం లు పంపిణీ చేసే అధికారం ఏ ఇతర వ్యక్తులకు లేదని స్పష్టం చేశారు. బిఎల్ఓ లు తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని చెప్పారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి 'హెల్ప్ డెస్క్' లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ యాప్ వినియోగించేందుకు అధికారం కేవలం బిఎల్ఓ లకు మాత్రమే ఉందన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన



కల్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివిధ మీడియా మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల నుంచి తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫాంలను తిరిగి తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియను మరింత వేగంగా చేపట్టాలన్నారు. ఫాం ల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని నియమాలు పాటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియలో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఈ వీసీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సహాయక లేబర్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్మిక సంఘం ప్రతినిధులు

**ఎల్లారెడ్డి జూన్ 29 తెలంగాణ వాణి ప్రతినిధి**
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మిక కార్యాలయానికి వెళ్లి సహాయక కార్మిక కమిషనర్ శశిధర్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది కామారెడ్డి జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి జరిగింది కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ జిల్లా కోశాధికారి ధ్యాన బోయిన శ్యామ్ జిల్లా కార్యదర్శి తన్నీరు చిరంజీవిలో అబ్దుల్ రజాక్ ఉన్నారు

## రాష్ట్ర డైరెక్టర్‌కు ఘన సత్కారం



**ఎల్లారెడ్డి జూన్ 29 తెలంగాణ వాణీ ప్రతినిధి**
రాష్ట్ర డైరెక్టర్ ఏం.ఏ.సలీం విదేశాల నుండి తిరిగి వచ్చి నందుకు, గాను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న సహ చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా చీఫ్ అడ్వైజర్ లింగమయ్య లింగంపేట మండలం అధ్యక్షులు యాదగిరిగౌడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు

## భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**
భారీ వర్షాలు, వరదలు సంభవించినపుడు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నుంచి ముందస్తు జాగ్రత్తల ద్వారా రక్షణ పొందగలుగుతామని అన్నారు. వర్షాకాలం ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, వైద్యారోగ్య, ఆర్ అండ్ బి శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉంటుందన్నారు. భారీ వర్షాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని వివరించారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, చెరువుల కింద ఉన్న ప్రజలకు, లోతట్టు ప్రాంతాల ప్రజలందరికీ వాతావరణ వివరాలు, నీటి మట్టపు వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. కుంగిన రోడ్లు, గుంతలు, ప్రమాదకర ప్రవాహాలు ఉండే ప్రాంతాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేసి, ఆవైపు ప్రజలెవరూ వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టుల గేట్లు ఎత్తేముందు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందుగా సమాచారం చేరవేయాలన్నారు. గర్భిణులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి తగిన చికిత్సలకొరకు సంబంధిత ఆసుపత్రుల్లోకి తరలించాలన్నారు. వరద ముంపు



ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల ప్రజలను వరదలు వచ్చే అవకాశం ఉన్న సమయానికి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. రోడ్లు కోతకు గురైతే, విద్యుత్ అంతరాయం కలిగితే ఆ సౌకర్యాల పునరుద్ధరణకు ఆయా శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ముందస్తు రక్షణపై ఎన్డీఆర్ఎఫ్ బృందం విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరద సమయంలో ప్రాజెక్టులు, ప్రమాదకర చెరువుల ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బంది బందోబస్తు ద్వారా రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. లోతట్టు ప్రాంతాలకు ప్రజలెవరూ వెళ్లకుండా ఉండేలా పోలీసు శాఖ తరుపున కృషి చేస్తామని వివరించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవిస్తే రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఎస్పీ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గోదాములు, సీసీ రోడ్లకు రూ.16.50 కోట్ల నిధులు

**నిర్మల్ - భైంసా: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గోదాములు ,సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.16.50 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. ఈ నిధులతో 40 గోదాములతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.గత వారం 35 గోదాములు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.27 కోట్ల నిధులు మంజూరయ్యాయని, తాజాగా మరో విడతలో రూ.16.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రైతులు పంట నిల్వలో ఇబ్బందులు పడకుండా ఉపాధి హామీ పథకం కింద గ్రామాల వారీగా గోదాములు నిర్మిస్తున్నామని చెప్పారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.గత రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో విస్తృతంగా సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళా సమాఖ్య భవనాలు,అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, గోదాములు,కమ్యూనిటీ క్యాటిల్ షెడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**

పజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. పజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు బాధితుడిని పరామర్శించిన ప్రజాట్రస్ట్ చైర్మన్

**నిర్మల్ - భైంసా: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రమాదవశాత్తూ పాముకాటుకు గురై స్థానిక నిర్మల్ జిల్లా భైంసా జీడీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజశేఖర్‌ను ప్రజాట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తిగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ బాధితుడికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. వైద్యులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్,డిగ్రీ కళాశాల డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు మనోజ్ పాపిన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు గణన ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్**



**ములుగు, జూన్29(తెలంగాణ వాణి):**



ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గణన ఫారాల పంపిణీని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి, ఐఏఎస్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గణన ఫారాలను బూత్ స్థాయి అధికారులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వ్యక్తులతో గణన ఫారాలను పంపిణీ చేయకూడదని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి గణన ఫారాలను పంపిణీ చేయాలని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించేలా అవగాహన కల్పించాలని సూచించారు. గణన ఫారాన్ని సమర్పించిన ఓటర్ల వివరాలు మాత్రమే ముసాయిదా ఓటరు జాబితాలో కొనసాగించబడతాయని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోపు ఇంటింటికీ వెళ్లి గణన ఫారాల పంపిణీని పూర్తి చేయడంతో పాటు ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి, సహాయ ఎన్నికల నమోదు అధికారి తహసీల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జోగులాంబ జిల్లాలో ఉద్యమకారుల శశీఖారావం



**ములుగు,(గోవిందరాపేట)జూన్29(తెలంగాణ వాణి)**

:అలంపూర్ చౌరస్తా నుండి జోగులాంబ దేవాలయం వరకు జరిగే ఉద్యమకారుల విజయ సంకల్ప యాత్రకు ములుగు జిల్లా నుండి తరలి వెళ్లినట్టు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి తెలిపారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలో భాగంగా వారిని గుర్తించడానికి కమిటీ వేయడం ఆనందముగా ఉందని,దానికి కారణం ఉద్యమకారుల ఫోరమ్ పోరాట ఫలితం అని పేర్కొన్నారు.. ఇందుకు గాను సంతోషంగా జోగులాంబ యాత్ర చేపట్టినట్టు,త్వరిత గతిన వారి ఆకాంక్ష లు నెరవేరాలని అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నట్టు తెలిపారుఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం నుండి జోగులాంబ విజయ సంకల్ప యాత్రకు బయలుదేరిన ఉద్యమకారులు మురహరి బిక్షపతి జిల్లా అధ్యక్షులు అప్పని లక్ష్మి నారాయణ మండల అధ్యక్షులు రేండ్ల సంతోష్ జిల్లా నాయకులు యాస పూలమ్మ జిల్లా అధ్యక్షురాలు యాస కళావతి మండల అధ్యక్షురాలు సామ సరోజన మండలం కార్యదర్శి సామ సమ్మక్క కోశాధికారి యానాల ఉపేంద్ర మండలం ఉపాధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు,విపత్తు నిర్వహణలో ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి

- వరదల సమయంలో ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండద్దు
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**ములుగు,జూన్29(తెలంగాణ వాణి):**





వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తుగా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలోని కుటుంబాలను ముందుగానే గుర్తించి వారికి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యాన్ని జూలై నెలలోనే అందుబాటులో ఉంచాలని, గ్రామాల పరిధిలో ముంపునకు గురయ్యే గృహాలను పంచాయతీ కార్యదర్శులు ముందుగానే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ముందస్తుగా గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని లోతైన లో లెవెల్ కల్వర్టులు, వాగులు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, ప్రమాదకర మార్గాలను ముందుగానే గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాలు కురిసే సమయంలో స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు.ఆకస్మికంగా నీటి ప్రవాహాలు పెరిగే ప్రాంతాల్లో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, స్థానిక సంస్థల సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రవాణాకు అంతరాయం కలగకుండా, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వరద ముప్పు ఏర్పడే పరిస్థితుల్లో పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, బ్లీచింగ్, సున్నం, యాంటీ లార్వా మందులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. డీడీఆర్ఎఫ్ బృందాలు మేడారం, ఏటూరునాగారం ప్రాంతాల్లో సిద్ధంగా ఉండాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, నైలాన్ రోప్స్ , ఇతర సహాయక సామగ్రిని అవసరమైన మండల కేంద్రాలలో వికేంద్రీకరణ విధానంలో ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, పరిస్థితులు ఎదురైన వెంటనే జిల్లా, మండల స్థాయి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సమాచార వ్యవస్థ బలోపేతం కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో పారిశుద్ధ్య చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, జలపాతాలు ఉధృతంగా ప్రవహించే సమయంలో పర్యాటకులను అనుమతించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ములుగు జిల్లా ప్రజల కోసం 'డైల్ యువర్ డీఎం' కార్యక్రమం

- జూన్ 30న వరంగల్-2 డిపో 'డైల్ యువర్ డీఎం' :
- ఫిర్యాదులకు నేరుగా అవకాశం.
- ఆర్టీసి సేవలపై సూచనలు, ఫిర్యాదులు ఉంటే ఫోన్ చేయండి:
- వరంగల్ డిపో మేనేజర్ రవిచందర్.

**ములుగు,జూన్29(తెలంగాణ వాణి)**



ప్రయాణికుల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపించేందుకు వరంగల్–2 డిపో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వరంగల్–2 డిపో మేనేజర్ ఎం రవిచందర్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా తేదీ: 30-06-2026, మంగళవారం ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు డైల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాకు చెందిన ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు అలాగే ఆర్టీసీ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చు.ఈ మండలాల ప్రజలు పాల్గొనవచ్చు:ములుగు ,వెంకటపూర్,గోవిందరావుపేట,తాడ్వాయి,ఏటూరునాగారం,మంగపేట,కన్నాయిగూడెం,వాజేడు మరియు వెంకటాపురం మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.సంప్రదింపు నెంబర్: ఫిర్యాదులు లేదా సూచనలు తెలియజేయాలనుకునే వారు 73824 25150నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు.ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రవిచందర్ స్పష్టం చేశారు.

# ఏపీజే కలాం లైఫ్ టైమ్ సాధించిన అవార్డు గ్రహీత

**వనపర్తి : జూన్ 29, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**



ఈ నెల 20వ తారీఖున తమిళనాడు రాష్ట్రం ఊటీలో జరిగిన కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ సాధించిన అవార్డ్ అందుకున్న వనపర్తి జిల్లా వాసి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ కు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు, హైదరాబాద్ సన్నిహితులు మిత్రులు కలిసి పెద్ద ఎత్తున మియాపూర్ ఎస్.ఎం.ఆర్ కన్వెన్షన్ హాల్ లో సన్మానం చేయడం జరిగింది. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా విశ్రాంత జిల్లా రిజిస్ట్రర్. డా"మల్లారెడ్డికి కూడా ఆయనతో పాటు సన్మానం చేయడం జరిగింది. వనపర్తి జిల్లాలో చేస్తున్న సోషల్ ఎలిమెట్ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం సతీష్ యాదవ్ కు పాండిచ్చేరి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇచ్చారు. ప్రస్తుతం విద్యార్థులను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు సహాయం చేస్తున్న కార్యక్రమాలను పరిగణానికి తీసుకుని ఊటీలో ఆయనకు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందజేయడం జరిగింది. దీనికిగాను డా' సతీష్ యాదవ్ సన్నిహితులు స్నేహితులు కలిసి పెద్ద ఎత్తున ఆయనకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నర్సిరెడ్డి లక్ష్మణ్, విశ్వనాథం , నాగభూషణం, భాస్కర్ రెడ్డి, గోపి, సుధాకర్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు బద్రీనాథ్, మహేందర్, రమేష్, సాయి , మరియు జలంధర్, శ్రీనివాస్, విశ్వనాథ్, జయదేవ్ తో పాటు హైదరాబాద్, సంగారెడ్డి వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూసి ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల

**నకిరేకల్ : జూన్ 29 (తెలంగాణ వాణి)**



నకిరేకల్ పరిధిలోని మూసి ప్రాజెక్టు వద్ద ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి ఎడమ, కుడి కాల్వల ద్వారా సాగునీటిని దిగువకు నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఇబ్బందులు పడకుండా సాగునీటిని సమయానికి అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించింది. మూసి ప్రాజెక్టు నీటితో వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకునే పరిస్థితులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ అభివృద్ధి , రైతు సంక్షేమం , పేదల జీవనోపాధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం . ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నాం అని ఎమ్మెల్యే పేర్కొన్నాడు. సకాలంలో నీటిని విడుదల చేయడం వల్ల పంటలకు భరోసా లభిస్తుందని రైతన్నలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు , ప్రజా ప్రతినిధులు , స్థానికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్, జూన్ 29 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమంను సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్, ఇందిరమ్మ హౌసింగ్, మహిళా శక్తి బృందాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలాగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్,కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బద్రి గాలయ్య, దేప రమ్య రాజు, పాక చిరంజీవి, బత్తుల వాణి విప్లవ్ కుమార్, ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, చింతల ఉమామహేశ్వరి సాయిలు, పిల్లలమరి మధుసూదన్, ఎండి హను బాయ్, బత్తుల జయమ్మ దాస్ గౌడ్, కోఆప్షన్ మెంబర్స్, ఎండి బాబా షరీఫ్, పస్తం గంగారాములు, సందగళ్ళ విజయ సతీష్, ఎస్.కె నబీబి జానీ బాబు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



**నకిరేకల్ : జూన్ 29 తెలంగాణ వాణి (గోవర్ధన్ ప్రతినిధి)**

నకిరేకల్ సీనియర్ జర్నలిస్టు ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రెస్ క్లబ్ ఫౌండర్ గౌరవాధ్యక్షుడు, రేపాల సతీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు రిపోర్టర్ సతీష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మాదిగల స్థలం ఆక్రమించి అక్రమ గృహ నిర్మాణం

- వారికి వత్తాసు పలికిన మున్సిపల్ అవినీతి అధికారులు
- న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ కు మాదిగలు వినతి



**వనపర్తి : జూన్ 29, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**

వనపర్తి మున్సిపల్ నాగవరంలో 10 వార్డ్ మాదిగ కులానికి చెందిన అమాయక వృద్ధ దంపతుల స్థలం, ఎస్సి కమీటి హాల్ స్థలం 50ఐ75 వున్నది. దీనిని కోల్ల బాలస్వామి తండ్రి కోల్ల రాములు వయసు 47, కొందరు వ్యక్తులు కలిసి ఎస్సి కమిటి హాల్ స్థలం అక్రమంగా ఆక్రమించి ఇల్లు కట్టడం జరుగుతుంది. దీనిపై అతనికి అనేక సార్లు హెచ్చరికలు చేసిన మాదిగల కమిటి హాల్లోని మాదిగ వ్యక్తులను బెదిరించి అక్రమంగా ఇల్లు కట్టుకోవడం జరుగుతుంది. 1990లలో అప్పట్టి ప్రభుత్వ అనగ కాంగ్రెస్ ప్రభుత్వంలో) ఇందిరా గాంధీ అధికారంలో వున్నప్పుడు హరిజనులకు సర్వే 54/2) ఒక ఎకర రెండు కుంటలు ఇండ్లు స్థలమును ఇవ్వడం జరిగింది. కావున జిల్లా సర్వేయర్ ఒక సారి సర్వే జరిపించి వారికి ఇచ్చిన కమిటి హాల్ స్థలం ఎకర రెండు కుంటల హరిజనుల ఇండ్లను సర్వే చేయగలరు అని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులను సంప్రదించిన వారికి లొంగిన మున్సిపల్ అధికారులు కూడా వారికి వత్తాసు పలుకుతూ మాదిగలను బెదిరిస్తున్నారు. దీనిపై కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**బాలానగర్ జూన్ 29తెలంగాణ వాణి**



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ మండలంలోని కేతిరెడ్డిపల్లి గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని గుండేడు గ్రామానికి చెందిన మీసాల మల్లేష్ దిలీప్ కంపెనీలో డ్రైవర్ పనిచేస్తున్నాడు. వ్యక్తిగత అవసరాల కోసం.. కేతిరెడ్డిపల్లి గ్రామ శివారులో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మల్లేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు అంబులెన్స్ లో జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన భర్త మృతికి కారణమైన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రజిత ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అర్ధరాత్రి వేళలో మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు స్థానికులు అన్నారు.

## తెల్లాపూర్--ఉస్మాన్‌నగర్ ప్రజలకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన అంతగిరిపల్లె చిట్టి ఉమేశ్వర్

**తెల్లాపూర్ జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్--ఉస్మాన్‌నగర్ ప్రాంత ప్రజలకు బి ఆర్ ఎస్ నాయకులు అంతగిరిపల్లె చిట్టి ఉమేశ్వర్ ఏరువాక పౌర్ణమి సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ పర్వదినం ప్రతి రైతు కుటుంబంలో సిరిసంపదలు, సుభిక్షం నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో ఏరువాక పౌర్ణమి వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు.



## విలువలతో విద్య ప్రతిభకు ప్రాధాన్యం



**వనపర్తి : జూన్ 29, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న తమిళనాడులోని కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ)లో ప్రవేశాలపై సోమవారం వనపర్తిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీ కంచి కామకోటి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1993లో స్థాపితమైన ఈ విశ్వ విద్యాలయం నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 70 శాతం మంది విద్యార్థులు ఇక్కడ విద్య నభ్యసిస్తున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత ఇంజినీరింగ్ విద్యతో పాటు హాస్టల్ ఫీజుల్లో రాయితీలు అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులను చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ విలువలతో కూడిన విద్యను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాలలో నాణ్యమైన శాఖాహార భోజనం, ప్రశాంతమైన విద్యా వాతావరణం, ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి కౌన్సెలింగ్ కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, జగిత్యాల, వరంగల్, పాల్వంచ, నంద్యాల, ఆదోని, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో జులై 1 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించిన వివరాల కోసం 96290 01144, 98496 58030 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ముళ్లపల్లి శ్రీనివాస్, ప్రిన్సిపల్ వెంకటరమణ, ఆర్యవైశ్య సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అయ్యగారు చంద్రశేఖర్ శర్మ, రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సంఘాలను మరింత ప్రోత్సహించాలి:

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లాలోని మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాల గురించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన మహిళలందరినీ స్వయం సంఘాలలో చేర్పించి, స్త్రీ నిధి రుణాలను అందించాలన్నారు. రుణాలను అందించి వారు స్వయం ఉపాధి రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న యూనిట్లను నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని వివరించారు. జిల్లా స్వయం సంఘాలు గత కొద్ది సంవత్సరాలుగా రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులో అద్భుత ప్రగతి సాధిస్తున్నాయని కొనియాడారు. రుణాల తిరిగి చెల్లింపు విషయంలో డిజిటల్ పద్ధతులు అవలంబించాలని సూచించారు. డిజిటల్ పద్ధతి ద్వారా రుణ చెల్లింపు సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎల్డీఎం రామ్ గోపాల్, శ్రీనిధి ప్రాంతీయ మేనేజర్ అనంత కిషోర్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాలు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలి:జిల్లా కలెక్టర్



**రామకృష్ణాపూర్,జూన్ 29 (తెలంగాణ వాణి):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలు అందించి ఓటర్ల నుండి సేకరించిన సమాచారం బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 21, 15 వార్డులలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను మండల తహసిల్దార్ సతీష్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని, ఓటర్ల నుండి సేకరించిన వివరాలను బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- నల్లగొండ జిల్లా మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు
- లయన్స్ క్లబ్బులో సభ్యులుగా ఉండడం నా అదృష్టం : చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, జూన్ 29 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
సమాజ సేవలో ముందుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ, సేవ లు అభినందనీయమని లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు సోమవారం వలిగొండ రోడ్డులో గల లయన్స్ భవన్ నందు నిర్వహించిన లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ 11వ ప్రమాణ స్వీకార ఉత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ముఖ్యంగా విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, పేద విద్యార్థులకు సహాయం వంటి రంగాలలో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో విస్తరించి 15 లక్షల సభ్యులతోటి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకుని చౌటుప్పల్ లో ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి, పది సంవత్సరాలుగా వేల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జిల్లాలోనే మంచి గుర్తింపు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎండి ఆతార్ పాషా, కార్యదర్శి దాచేపల్లి రాజు, కోశాధికారి బత్తిని రఘు లను లైన్స్ క్లబ్ ఫస్ట్ వాయిస్ డిస్టిక్ గవర్నర్, కోడె సతీష్ లను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. నూతన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని మాట్లాడుతూ లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ క్లబ్బులో సభ్యులుగా ఉండడం ఎంతో అదృష్టమని అన్నారు. లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలనీ, సేవా భావంతో పనిచేస్తున్న ప్రతి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, పోలోజు శ్రీనివాస చారి, గోషిక కరుణాకర్, మొగుదాల రమేష్, బాచుపల్లి రవీందర్, తిరందాస్ జగన్నాథ్, సిలివేరా మంగయ్య, ఉప్పు ఆంజనేయులు, నాంపల్లి రమేష్, కొసనం రాంరెడ్డి, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్, తిరుమలరెడ్డి, గోపగానీ లక్ష్మణ్, దాచేపల్లి శ్రీను, భాస్కర్ రెడ్డి, పనిందర్, పోలోజు రాజు, శ్రీనివాస చారి, వనం రాజు, వేముల నరసింహ, సత్యనారాయణ చారి, కాంశెట్టి భాస్కర్, అనిల్, ప్రతాపరెడ్డి, సంపూర్ణ చారి, పాల్గొనడం జరిగింది.

## అదిలాబాద్ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం



**ఆదిలాబాద్, జూన్ : 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
అదిలాబాద్ పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, అలాగే మున్సిపాలిటీ ఆర్థిక బలోపేతాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పలు కీలకమైన అజెండా అంశాలను ప్రవేశపెట్టాం.49 వార్డుల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించాలని ప్రతిపాదించాం. పట్టణంలోని డివైడర్లు, ఓపెన్ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ బడ్జెట్ కింద రూ.55 లక్షలు కేటాయించాలని నిర్ణయించాం.49 వార్డుల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న పారిశుద్ధ్య వాహనాల మరమ్మతుల కోసం రూ.15 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదించాం.
ప్రస్తుతం ఖాళీగా ఉన్న 20 మున్సిపల్ భవనాలను పారదర్శకంగా వేలం ద్వారా అద్దెకు ఇచ్చి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని నిర్ణయించాం.118 మంది వీధి వ్యాపారుల అద్దెను 1000/- సవరించడం ద్వారా మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచి, ఆ నిధులను తిరిగి ప్రజా సేవలకే వినియోగించాలని ప్రతిపాదించాం. రూ.23 లక్షలతో చేపట్టనున్న తై బజార్‌ను ఆమోదిస్తూ, రైతు బజార్‌లోని కూరగాయల వ్యాపారులు, చిరు వ్యాపారులు, అలాగే మార్కెట్ యార్డుకు వచ్చే పత్తి రైతులు మరియు వారి వాహనాలకు మినహాయింపు కల్పించే నిర్ణయం తీసుకున్నాం.టేబుల్ ఎజెండా కింద, 49 వార్డుల్లో ప్రస్తుతం ఉన్న చెత్త సేకరణ వాహనాలు సరిపోకపోవడంతో కొత్త వాహనాల కొనుగోలుకు కూడా ప్రతిపాదన తీసుకొచ్చాం.అయితే,ఈ ప్రజా ప్రయోజన అంశాలను కొందరు బీజేపీ కౌన్సిలర్లు మరియు కొందరు స్వతంత్ర కౌన్సిలర్లు వ్యతిరేకించారు.నేను అదిలాబాద్ ప్రజలను ఒకటే ప్రశ్న అడుగుతున్నాను.49 వార్డుల్లో చెత్త సేకరణ వాహనాల మరమ్మతులు అవసరం కాదా?49 వార్డుల్లో ఇంకుడు గుంతల నిర్మాణం అవసరం కాదా? పట్టణాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రీన్ బడ్జెట్ అవసరం కాదా?ఖాళీగా ఉన్న మున్సిపల్ భవనాలను అద్దెకు ఇచ్చి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడం అవసరం కాదా?ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, మున్సిపాలిటీని ఆర్థికంగా బలోపేతం చేయడానికి తీసుకొచ్చిన ఈ ప్రతిపాదనలను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలే ఆలోచించాలి. మా లక్ష్యం రాజకీయాలు కాదు,అభివృద్ధి. మా లక్ష్యం విమర్శలు కాదు ప్రజా సేవ. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మున్సిపల్ ఆదాయ పెంపు కోసం మా ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయి. ప్రజలకు ఉపయోగపడే ప్రతి నిర్ణయాన్ని అమలు చేయడంలో మేము ఎప్పటికీ వెనుకడుగు వేయము.కాబట్టి ఇలాంటి అత్యవసరమైన అంశాలను కలెక్టర్ అధికారాలతో అత్యవసర పనులను ఆమోదించే అధికారం జిల్లా కలెక్టర్ కి ఉంది కాబట్టి జిల్లా కలెక్టర్ కి నివేదించి అప్రూవల్ అనుమతి కోసమై ఆయన ముందర నివేదించడం అయినది.



## వర్షం నీటితో వలిగొండ రోడ్డు అధ్వాన్నం

**-గుంతలమయంగా మారిన ప్రధాన రహదారి - ప్రయాణికుల అవస్థలు**

**చౌటుప్పల్, జూన్ 29 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు వలిగొండ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. రోడ్డుపై వర్షం నీరు నిలిచిపోవడంతో తారు రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయపడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఆటోలు, కార్లు కూడా గుంతల్ల ఇరుక్కుపోతున్నాయి.వలిగొండ రోడ్డు చౌటుప్పల్ ప్రాంతానికి ప్రధాన రహదారి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రోడ్డు కాంట్రాక్టర్



**నాంపల్లి:జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మునుగోడు నియోజకవర్గంలోని కొండమల్లెపల్లి నుండి బంగారిగడ్డ వరకు వేయాల్సిన రోడ్డు అర్థాంతరంగా నిలిచిపోవడం ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది గురిచేస్తుంది రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు పనులు ఇప్పటివరకు పూర్తికాకపోవడం వలన స్థానికులకు ప్రమాదాలకు తావు తీస్తుందని వాపోతున్నారు.ఇట్టి విషయంలో ఎన్ని సార్లు కాంట్రాక్టర్ని ఎన్నిసార్లు ఫోన్ ద్వారా స్పందించిన అసలు పట్టించుకోకపోగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులను సంప్రదించమని చెప్తున్నారని స్థానికులు తెలియజేశారు.ఇంతకుముందు చిన్న రోడ్డు ఉన్న బాగుండేది కానీ అప్పటికప్పుడు రోడ్డు వేసేటట్లు హంగు ఆర్భాటాలు చేసి మధ్యంతరంగా రోడ్డుని నిలిపివేశారు, ప్రయాణికులకు ఇది కలగానే మారిందని ఎన్నో ప్రమాదాలకు ఈ రోడ్డు శాపంగా మారిందని ఈ విషయంపై అధికారులు త్వరగా స్పందించి రోడ్డు పూర్తయ్యేలా చేయగలరు.ఒక్కసారి ఇదే కంకర రోడ్డు మీద అధికారులు గాని కాంట్రాక్టర్ గాని ప్రయాణిస్తే తప్ప వారికి ఈ పరిస్థితి అర్థంకాదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున ఇప్పటికైన ఆ రోడ్డు పనులు అధికారులు కాంట్రాక్టర్ త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు

## క్యాతనపల్లిలో బిఎల్‌ఏ-2ల సమీక్ష సమావేశం

**-ఇంటింటి సర్వేను సమర్ధంగా నిర్వహించాలి:మంత్రి వివేక్**



**రామకృష్ణాపూర్,జూన్ 29 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని భీమా గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్‌ఏ-2ల సమీక్ష సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా బిఎల్‌ఏ లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, ఎలాంటి అలసత్వం లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వవద్దని మంత్రి సూచించారు. అర్హులైన ఓటర్లు ప్రక్రియలో మిస్ అయితే భవిష్యత్తులో తమ ఓటు హక్కు వినియోగంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పని చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన సహాయం అందించాలని పేర్కొన్నారు. సమావేశంలో బూత్‌వారీ కార్యాచరణ, ఇంటింటి పర్యటనలు, కుటుంబాల వారీ చెక్‌లిస్ట్ తయారీ, కొత్త ఓటర్ల గుర్తింపు, అవసరమైన సవరణలు, ప్రజలతో సమన్వయం, బిఎల్‌ఓ లతో సహకారం వంటి అంశాలపై బిఎల్‌ఏ -2లకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, కార్యదర్శులు మహంకాళి శ్రీనివాస్, బానేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్, మల్లేష్, ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షులు పనాస రాజు, మొట్టె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలపై డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

**పల్స్ పోలియో, మాతా--శిశు సంరక్షణ, క్షయ నియంత్రణ కార్యక్రమాల అమలుపై సమీక్ష**



**మంచిర్యాల, జూన్ 29 (తెలంగాణ వాణి):**
జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సోమవారం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కాసిపేట మండలంలోని మామిడిగూడ ఉపకేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవల నాణ్యత, ప్రజలకు చేరుతున్న ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మామిడిగూడ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందించడంపై ప్రత్యేకంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు, వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన వంటి అంశాలపై వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధులైన డయాబెటిస్, రక్తపోటు, క్యాన్సర్ తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. పరీక్షల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, అవసరమైన మందులను సమయానికి అందించాలని ఆదేశించారు.క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అనుమానిత రోగులను గుర్తించి నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే పోషకాహార సహాయం కోసం అవసరమైన ప్రాంతాల్లో ఎన్జీవోల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఫోర్ టేబుల్ ఎక్స్‌రే యంత్రాల ద్వారా క్షయ నిర్ధారణ పరీక్షలు వేగవంతం చేయాలని ఆదేశించారు.మాతా-శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీల నమోదు శాతం పెంచడం, ప్రతి గర్భిణికి వైద్యాధికారుల పర్యవేక్షణలో నాలుగు విడతల పరీక్షలు నిర్వహించడం, వివరాలను మాతా-శిశు సంరక్షణ కార్డులో నమోదు చేయడం తప్పనిసరి అన్నారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఆసుపత్రి ప్రసవాల ద్వారా తల్లి, శిశు ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు.అదేవిధంగా అన్ని రకాల వ్యాక్సినేషన్ కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని, జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ సాధ్యమవుతుందని ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు.జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో దారుణ భార్యను హత్య చేసి.. భర్త బలవన్మరణం



**జగిత్యాల: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. నూకపల్లి గ్రామానికి చెందిన గోలెపు నాగరాజు అతని భార్య లక్ష్మి (30)ని ఉరివేసి హత్య చేశాడు. అనంతరం నాగరాజు (35) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ సంఘటన జరిగినట్లు భావిస్తున్నప్పటికీ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఉదయం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మల్యాల పిఎస్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలాన్ని మల్యాల సిఐ ఎస్ఐలు సందర్శించి శవ పంచనామా నిర్వహించారు. అనంతరం హత్య, ఆత్మహత్య కేసుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## ప్రధాన రహదారిపై వర్షపు నీటి నిల్వ సమస్యకు చెక్....

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**




**వేములవాడ,జూన్ 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ వ్యవస్థలోకి సాఫీగా వెళ్లేలా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా పనులను పరిశీలిస్తూ, అధికారులకు అవసరమైన సూచనలు అందించి పనులను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు, వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డ్రైనేజీ మార్గాలను సరిచేసి, వర్షపు నీరు వేగంగా డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఏఈ అనన్య, స్థానిక కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దయతో రాష్ట్రం సుభిక్షం - మంత్రి అడ్లూరి



**ధర్మారం : జూన్ 29 (తెలంగాణ వాణి )**
ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి బోనాలు, పట్నాల ఉత్సవాల కార్యక్రమం ఘనంగా జరగగా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఆయనకు ఏఎంసీ వైస్ చైర్మన్ అరిగి లింగయ్య తో పాటు ముదిరాజ్ కుల సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మీడియాతో మాట్లాడుతూ.. ఆదివారం హైదరాబాద్ లో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబి చేసిన వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పూర్తి నివేదికను అందించిన కేంద్ర ప్రభుత్వం సిబిఐతో ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. బిజెపి జాతీయ నాయకత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇప్పటికైనా సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను కాపాడేది కేంద్రంలో ఉన్న బిజెపి పార్టైనేనని దుయ్యబడ్డారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిగా మారిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...

- దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల,జూన్ 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చొని పరిశీలిస్తూ పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా ముందుగా మెనూ పరిశీలించి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించి తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.

## ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకెనపల్లి గ్రామ సర్పంచ్

**సర్పంచ్ గాదె స్రవంతి--సుధాకర్ దంపతులు**

**పెద్దపల్లి, జూన్ 29:(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



పెద్దపల్లి రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ బోద్దుల గంగయ్య (ఆర్డీవో)ను ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి, ఆమె భర్త గాదె సుధాకర్ దంపతులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆకెనపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి పలు అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని సర్పంచ్ గాదె స్రవంతి పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తమవంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఆర్డీవో గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# యూట్యూబ్‌లో హత్య వీడియోలు చూసి పక్కా ప్లాన్

**మడిపెల్లి హత్య కేసు ఛేదించిన పోలీసులు**

**జమ్మికుంట, జూన్ 29,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన మొగిలి హత్య కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. వ్యక్తిగత కక్షతోనే ఈ హత్య జరిగినట్లు విచారణలో తేలిందని హుజురాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు. ఈ కేసులో నిందితుడు గంగారపు మహేష్‌ను సోమవారం ఉదయం అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, రక్తపు మరకలున్న దుస్తులు, హత్యకు సంబంధించిన వీడియోలు యూట్యూబ్‌లో శోధించిన మొబైల్ ఫోన్, ఘటనలో ఉపయోగించిన మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ మాధవి తెలిపిన వివరాల ప్రకారం.. తన వ్యవసాయ భూమి సమీపంలో వ్యవసాయం చేస్తున్న ఓ వివాహితతో నిందితుడికి



పరిచయం ఏర్పడింది. ఇదే సమయంలో మృతుడు పైతరి మొగిలి ఆ మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడగా, ఆమెతో పోలీసులకు ఫిర్యాదు చేయించినట్లు నిందితుడు తెలిపాడు. ఆ కేసులో జైలు నుంచి విడుదలైన తర్వాత మృతుడు తనను తరచూ అవమానిస్తూ, దూషిస్తూ ఉండేవాడని, కుటుంబాల్లో విభేదాలకు కూడా అతడే కారణమని భావించి హత్యకు పథకం రచించినట్లు విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. ఈ నెల 27న పీర్ల పండుగకు గ్రామానికి వచ్చిన మృతుడిని గమనించిన నిందితుడు, ముందుగానే యూట్యూబ్‌లో హత్యలకు సంబంధించిన వీడియోలు, ఆయుధాల వినియోగంపై సమాచారం వెతికినట్లు వెల్లడించాడు. అనంతరం ఇంటి నుంచి ఇనుప రాడ్ తీసుకుని గ్రామ శివారులో మద్యం సేవించిన తర్వాత రాత్రి సుమారు 11.45 గంటలకు అంకుశాపూర్ వెళ్లే రోడ్డుపై సైకిల్‌పై వెళ్తున్న మొగిలిపై వెనుక నుంచి ఇనుప రాడ్‌తో దాడి చేశాడని తెలిపారు. కిందపడిన అనంతరం తల, ముఖంపై పలుమార్లు బలంగా కొట్టి హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. హత్య అనంతరం ఇనుప రాడ్‌ను తన వ్యవసాయ బావి సమీపంలో పడవేసి, ఇంటికి వెళ్లి దుస్తులు మార్చుకున్నట్లు నిందితుడు వెల్లడించాడని ఏసీపీ తెలిపారు. కేసులో మరిన్ని దర్యాప్తు చర్యలు కొనసాగుతున్నాయని హుజురాబాద్ ఏసీపీ మాధవి వెల్లడించారు.

# మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- జగిత్యాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**జగిత్యాల: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన "నషా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది" అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు అలవాటు పడిన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల ప్రతి యువకుడు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే జిల్లా పోలీసు యంత్రాంగానికి సమాచారం అందించాలని మంత్రి సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు సంకోచించకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్నే



కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని అన్నారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని పేర్కొంటూ, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి యువకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేసి సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ వంటి అవగాహన కార్యక్రమాలు యువతలో చైతన్యం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. యువత దేశానికి విలువైన ఆస్తి అని, వారు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితులు, వారి ప్రవర్తన, అలవాట్లపై నిరంతరం దృష్టి ఉంచి వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు "నో" చెప్పి, ఇతరులను కూడా చైతన్యవంతులను చేయాలని, సమాజంలో మత్తు రహిత వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం వివిధ శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల దుష్పరిణామాలను తెలుసుకుని వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా వైద్య చికిత్స, కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. డ్రగ్స్ సరఫరా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా ఉంచి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందిస్తే వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మత్తు పదార్థాలపై సమాచారాన్ని గోప్యంగా అందించిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని పేర్కొంటూ, మత్తు రహిత జగిత్యాల -- మత్తు రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ఓటు హక్కు కాపాడటం అందరి బాధ్యత

- సర్ పై ప్రతి కార్యకర్త దృష్టి పెట్టాలి
- ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరగొద్దు
- కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తేవడమే లక్ష్యం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజల ఓటు హక్కు కాపాడటం అందరి బాధ్యత అని, సర్ పై బి ఆర్ ఎస్ ప్రతి కార్యకర్త దృష్టి పెట్టాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేశ్ తో పాటు వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్స్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, దేశాయి, తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, తాటిపర్తి సి కె రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, శీలం ప్రవీణ్ కుమార్, పాక్స్ మాజీ ఛైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపి ధర రమేష్ బాబు, కౌన్సిలర్లు శివ కేసరి బాబు, కోరుకంటి రాము, ప్రదీప్, సామల జమున రాజశేఖర్ పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ





ప్రక్రియలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూసుకోవడం, డూప్లికేట్, మృతుల ఓట్లను తొలగించే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటర్లను నేరుగా కలిసే అవకాశం కార్యకర్తలకు లభిస్తుందని, పార్టీ బలోపేతానికి దీనిని వినియోగించుకోవాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్రను ప్రస్తావించిన ఆయన, జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మెడికల్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు వంటి పథకాలను గుర్తు చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. జగిత్యాల అభివృద్ధి పనులు బీఆర్ఎస్ పాలనలో మంజూరైన నిధులతోనే కొనసాగుతున్నాయని, స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశాలు కల్పించకుండా పనులు అప్పగిస్తున్నారని విమర్శించారు. పట్టణంలో ఆక్రమణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత మాట్లాడుతూ, బీఆర్ఎస్ కార్యకర్తలు రెండేళ్లుగా పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్నారని చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీ చేరికతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని అర్హుల ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గణాంకాలే సమర్థ పాలనకు పునాది కలెక్టర్ సత్య ప్రసాద్

**జాతీయ గణాంక దినోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
గణాంకాలే సమర్థ పాలనకు పునాది అని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణాంక దినోత్సవం-2026ను ఘనంగా నిర్వహించారు. ఆధునిక గణాంక శాస్త్ర పితామహుడు ప్రశాంత చంద్ర మహాలనోబిస్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళికాధికారి జి. సత్యం గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రణాళికలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ఖచ్చితమైన గణాంకాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గణాంకాల ఆధారంగా తీసుకునే నిర్ణయాలు సమర్థవంతమైన పాలనకు, ప్రజల అవసరాలకు అనుగుణమైన విధానాల అమలుకు దోహదపడతాయని తెలిపారు. ఈ ఏడాది జాతీయ గణాంక దినోత్సవం థీమ్ జాతీయ నమూనా సర్వేకు 75 సంవత్సరాలు -- నిర్ణయాల కోసం పరిపాలనా డేటా సామర్థ్యాన్ని వెలికితీయడం నిర్ణయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గణాంక శాఖకు విశిష్ట సేవలందించిన ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. అశోక్, మల్యాల మండల మాజీ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సాంబమూర్తిలను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజా గౌడ్,




జిల్లా రెవెన్యూ అధికారి కె.వై. ప్రసాద్, గణాంక శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- ఇందిరమ్మ ఇల్లు పేదలకు వరం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల: జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బొర్రగల్ల సుస్మిత - శ్రీనివాస్ దంపతులు, జాబితాపూర్ గ్రామానికి చెందిన ఎగోలపు హేమలత - రాజు దంపతుల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు జగిత్యాల పట్టణ 18 వ వార్డు కు చెందిన బుర్ర మాధవి - వేణు గౌడ్,16వ వార్డు కు చెందిన గువ్వ శాన్వి శ్రీనివాస్ ల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై చీరని కానుకగా అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్, సమీండ్ల శ్రీనివాస్, నక్కల రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు కూతురు శేఖర్, దుమల రాజ్ కుమార్, గంగారం, నాగుల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులకు చీరలను కానుకగా అందజేసి, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నక్కల రవీందర్ రెడ్డి, నోముల శేఖర్ రెడ్డి, అంకం సతీశ్, రాజా గౌడ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా... వొడితల ప్రణవ్..



**హుజురాబాద్,జూన్ 29,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
రాంపూర్-రంగాపూర్ లోగల బాపూజీ చేనేత సహకార సంఘాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా పాలకవర్గం ఏర్పాటుకాగా కొత్తగా ఎన్నికైన వారిని శాలువాతో ప్రణవ్ సత్కరించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముషం వెంకట నారాయణ, ఉపాధ్యక్షుడు జడల వెంకటేశ్వర్లు, కోశాధికారి ముషం రవి, సభ్యులుగా వెంకటేశ్వర్లు, ప్రభులింగం, సదానందం, శాంతయ్య, బండారి శోభా-సదానందం, పద్మ, జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, జిల్లా అధికార ప్రతినిధి నేరేళ్ల మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ సజ్జు, గ్రామ శాఖల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రం, నరసింహ రెడ్డి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## యామపూర్ సర్పంచ్‌ను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు.



**ఇబ్రహీంపట్నం జూన్ 29 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ సర్పంచ్ కనక నాగేష్ తండ్రి కనుక హన్మాండ్లు ఇటీవల మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సర్పంచ్ నగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, డైరెక్టర్ బూస రాజేశ్వర్ ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, తిరుపతిరెడ్డి, గంగారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఏరువాకా పౌర్ణమి



**రాయికోడ్ :జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలో సోమవారం నాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏడాకుల పల్లి మోహన్ గ్రామస్థులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ పార్టీ శ్రేణులతో కలిసి ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని గ్రామంలో ఏరువాకా పౌర్ణమి పండగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. గ్రామంలోని చావిడివద్ద అలంకరించిన తన ఎడ్లను ఊరేగించి ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వానకాలం ప్రారంభంలో వచ్చే పండగ కావున వానలు బాగా కురిసి అన్నదాతలు విత్తనాలను విత్తి పాడి,పంటలు బాగా పండాలని, గోమాతను పూజించి వాటిని ప్రత్యేకంగా అలంకరిస్తారు. వారు మాట్లాడుతూ పంటలు బాగా పండి అన్నదాతల కుటుంబాలు సుఖ సంతోషాలతో వెల్లు విరువాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తన వ్యతిరేక ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుంది

**సర్ ఓటరు సవరణ పరిశీలనలో మంత్రి పొన్నం ప్రభాకర్**
**హుస్నాబాద్ రూరల్ 29జూన్ (తెలంగాణ వాణి )**
హుస్నాబాద్ మండలం పోతారం ( ఎస్ ) గ్రామంలో కొనసాగుతున్న స ర్ ఓటరు సవరణ ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు, ఈ సందర్భంగా బి ఎల్ వొ లు, బి ఎల్ ఏ లతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు, ప్రతి అర్హుడైన ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఫారాలను సకాలంలో సమర్పించాలని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఒక కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఎన్యూమరేషన్ ఫారంతో పాటు సంబంధిత అధికారులకు సమర్పించాలని మంత్రి సూచించారు ఓటరు సవరణ ప్రక్రియ 2002లో జరిగింది.. మళ్ళీ ఇప్పుడు జరుగుతుంది, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు



హక్కు అర్హతను కోల్పోవద్దని ఉద్దేశం తో అనాడు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఓటర్ల సవరణ చేపట్టింది ఇప్పుడు బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తుంది.. ఇప్పుడు అర్హత ఉన్న ఒక ఓటు కూడా తొలగిపోవద్దు అని గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం, అన్నారు, ప్రతి ఇంటికి బి ఎల్ వొ లు వచ్చి ఒక్కొకరికి ఒక ఎన్యూమరేషన్ ఫారం ఇస్తారం మీరు రెండు ఫోటోలు రెడీ పెట్టుకోండి2002 ,2025 ఓటరు జాబితా పరిశీలించి ఓటరు సవరణ ప్రక్రియ చేపడుతున్నారు అందులో లేని ఓట్లు తటస్థంగా పెడతారు.. తటస్థంగా పెట్టినంత మాత్రాన ఓట్లు తొలించినట్టు కాదు వారికి సరైన పత్రాలు చూపించాలి హుస్నాబాద్ లో 2.5 లక్షల ఓట్లు ఉంటే 61 వేల ఓట్లు తటస్థంగా ఉన్నాయి ఒక ఓటు కూడా మిస్ కావద్దు.. జులై 31 వ తారీఖు డ్రాఫ్ట్ ఓటరు జాబితా రిలీజ్ చేస్తారు.. మీకు ఏ ఇబ్బంది ఉన్న గ్రామ సర్పంచ్ లకు తెలియజేయండి, అని మంత్రి పొన్నం సూచించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెన్న రాజు, ఏ ఎం సీ వైస్ చైర్మన్ బంక చందు,పార్టీ నాయకులు సర్పంచ్ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా వాసికి జాతీయ స్వర్ణనంది పురస్కారం.

**ఈర్ల సమ్మయ్యకు దక్కిన అరుదైన గౌరవం**
**పెద్దపల్లి: జూన్, 29(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు 2025-26 సంవత్సరానికి గాను జాతీయ స్థాయి స్వర్ణ నంది అవార్డు లభించింది. జూన్ 28, 2026 రాత్రి వేద రూరల్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, వేద ఎన్జీవో, ఎంఎఎంకె ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో కొమురవెల్లిలో నిర్వహించిన జాతీయస్థాయి స్వర్ణ నంది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, అవార్డును అందుకున్నారు. సామాజిక సేవ, విద్యాభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం, యువతను ప్రోత్సహించడం, సమాజ సంక్షేమం కొరకు ఈర్ల సమ్మయ్య చేస్తున్న కృషిని, అతని విశిష్ట సేవలను గుర్తించిన నిర్వాహకులు జాతీయ స్వర్ణ నంది అవార్డు పత్రం, జ్ఞాపిక, పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈర్ల సమ్మయ్య గత రెండేళ్లుగా ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. పాఠశాలలో రూ. 30.25 లక్షలు మంజూరు చేయించి 3 తరగతి గదులను నిర్మించారు. గ్రామంలో డ్రాపవుట్స్ లేకుండా చేసి, పిల్లల సంఖ్యను గణనీయంగా పెంచారు. దాతల సహకారంతో పాఠశాలకు విశాఖ



చారిటబుల్ ట్రస్ట్ నుంచి 40 బెంచీలు తెప్పించారు. పిల్లల కోసం రూ. 1లక్ష విలువైన మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్, రూ. 40 వేల విలువైన వాటర్ ట్యాంక్, గ్లాస్ బోర్డ్, స్మైల్ ఫౌండేషన్, రెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో రూ. 8 లక్షల విలువైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్ (స్మార్ట్ టీవీ), సోలార్ ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేయించారు. అతి త్వరలోనే పాఠశాలలో కంప్యూటర్లు, ఏసీలు, ఏర్పాటు చేస్తామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి, పిల్లల చదువులో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారు. పిల్లల్ని అద్భుతంగా తయారుచేసి, 2024 నుంచి 2026 వరకు వరుసగా రెండుసార్లు జిల్లా బెస్ట్ స్కూల్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈర్ల సమ్మయ్య మహాముత్తారం మండలం నాయక్ పోడ్ కాలనీ మొదటి నియామకం అప్పుడు పాఠశాల పశువుల పాకలో నడుస్తుండేది పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ కు ఆయన లేఖ రాసి, స్థానికుల ద్వారా అక్కడ చక్కటి పాఠశాల భవనాన్ని నిర్మింప చేశారు. అక్కడ పిల్లలకు చక్కటి విద్యను అందించారు, ప్రాథమిక పాఠశాలలు శ్రీరాంపూర్లో 7ఏడు, శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీలో 13 సంవత్సరాలు పనిచేసి, వాటిని అద్భుతంగా తయారు చేశారు. వేలాది మంది విద్యార్థులు, యువతను ప్రోత్సహిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దారు. అంతేకాక తన పాటలు, సాహిత్యం, సామాజిక సేవ ద్వారా సమాజంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ అవి అర్హులైన ప్రజలకు అందేలా చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక అవార్డులను అందజేస్తున్నారు. ఈర్ల సమ్మయ్యకు జాతీయస్థాయి స్వర్ణనంది పురస్కారం రావడం పట్ల, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్తులు, మండలం, జిల్లాలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనేకులు ఆయన సేవలను కొనియాడుతూ అభినందిస్తున్నారు.

## పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం



**రాయికల్: జూన్ 29(తెలంగాణ వాణి):**
రాయికల్ పురపాలక సంఘము యొక్క కౌన్సిల్ సాధారణ సమావేశము సోమవారం రోజున పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరము, రాయికల్ నందు చైర్మన్ అధ్యక్షతన నిర్వహించనైనది. ఇట్టి సమావేశమునందు పట్టణములో వేసవి కాలం దృష్ట్యా పలు వార్డులలో నీటి సమస్య అధికంగా కలదని వార్డు కౌన్సిలర్లు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అమృత్ 2.0 పైప్లైన్ వల్ల డ్యామేజి అయిన రోడ్లను బాగు చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అలాగే సి. సి. రోడ్లు డ్రైనేజీలు వేయించాలని మరియు వీధి దీపాల సమస్యలను కూడా పరిష్కరించాలని కౌన్సిలర్లు కోరినారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణములో నీటి సమస్యలు ఉన్నాయని, అలాగే అమృత్ పనుల వల్ల జరిగిన డ్యామేజీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత కాంట్రాక్టరుకు సూచించారు. ప్రతి శనివారం జరిగే వారసంతలోకి భారీ వాహనాలు రాకుండా రెండు వైపులా బారికేడ్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ ఇంటి నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాలపై, తగిన చర్యలు తీసుకొవాలని అన్నారు. నూతనంగా నిర్మించే ఇంటి నిర్మాణాలు సెట్బ్యాక్ లేకుండా నిర్మించవద్దని, అలా నిర్మించే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం రానున్నందున వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు బ్లీచింగ్ పౌడర్ చల్లుట, వార్డులలో ఫాగింగ్ చేయుట, అంటీ లార్వా స్ప్రే చేయుట, వర్షపు నీరు నిల్వ ఉండకుండా మోటార్ల ద్వారా తొలగించుట, అవసరమైన చోట జె.సి.బి. తో తొలగించుట వంటి వాటి గురించి కౌన్సిల్ సభ్యులు చర్చించినారు. ఇట్టి సమావేశంలో (19) అంశాలకు గాను (19) అంశాలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశములో చైర్మన్ కట్కం రవీంధర్, మున్సిపల్ కమీషనర్ టి. మనోహార్, వైస్-చైర్పర్సన్ తురగ సౌజన్య, వార్డు కౌన్సిలర్లు, ఏ. ఈ. మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడలో ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ అప్లికేషన్ల పంపిణీ

**ఓటర్లకు దరఖాస్తుల అందజేత**
**అవగాహన కల్పించిన బీజేపీ నాయకులు ఈర్ల రాజు ముదిరాజ్**
**పటాన్ చెరు, జూన్ 29, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండలం పరిధి లోని కిష్టారెడ్డి పేట్, పటేల్ గూడ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ కార్యక్రమం నిర్వహించారు. అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వివిధ కాలనీల్లో పర్యటించి ఓటర్లకు ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్ అప్లికేషన్లను పంపిణీ చేశారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించు కుని అవసరమైన సవరణలు, మార్పులు ఉంటే దరఖాస్తుల ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

**ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు వివరాలు తెలిపిన ఇద్దరు బీఎల్ఏలు**
బీఎల్ఏ-2 లతో కలిసి కాలనీల్లో పర్యటించిన నాయకులు ఓటర్ జాబితా సవరణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సక్రమంగావినియోగించుకునేలా



ఓటర్ జాబితాలో వివరాలు సరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు4 సముద్రాల రాకేష్, రాజ్ కుమార్, జనార్ధన్, బీజేపీ నాయకులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. పారదర్శకమైన ఓటర్ జాబితా కోసం వారు ఈ సందర్భంగా అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని వారు కోరారు.

### లిశ్రీనివాస పవర్లూమ్స్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిన ఎన్నికల అధికారి ఎండి అజీమోద్దీన్

**రాజపేట, జూన్ 29(తెలంగాణ వాణి విలేకరి)**
సోమవారం రోజున రాజపేట పద్మశాలి సంఘం ఆవరణలో శ్రీనివాస పవర్లూమ్స్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారి ఎండి అజీమోద్దీన్ విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియ నామినేషన్లు జులై రెండు నుండి నాలుగు వరకు, నామినేషన్ల వెరిఫికేషన్ ఐదవ తేదీన, ఆరవ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, అదేరోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులకు సింబల్స్ ఇవ్వడం, పదవ తేదీన పోలింగ్, అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలియజేశారు. ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్ పదవులు ఉంటాయని ఇందులో మహిళలు రెండు జనరల్ 7 ఉంటాయని తెలియజేశారు. ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవులు ఉంటాయని ఎన్నికల అధికారి తెలియజేశారు. ఎన్నికల తరువాత మూడు రోజుల్లో చైర్మన్, నలుగురిని ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక ఉంటుందని ఎన్నికల అధికారి ఎండి అజీమోద్దీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఆడేపు లక్ష్మీనారాయణ, అడేపు శ్రీశైలం, ఆడెపు పాండరి, అడేపు శేఖర్, అడేపు గణేష్, సకినాల చిరంజీవులు, పోట్టబత్తిని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





## స్వామివారిని దర్శించుకున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్

**యాదగిరిగుట్ట జూన్ 29 :(తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని సోమవారం మూసాపేట మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తూము శ్రవణ్ కుమార్, నర్మద పుణ్య దంపతులు కుటుంబ సభ్యులతో కలసి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు శ్రీ స్వామివారి మొక్కు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. తరువాత ప్రధాన ఆలయంలో మూలవర్యులను దర్శించుకుని అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచన మంటపంలో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కొండపైన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి శివాలయం దర్శించుకున్నారు. ఈ స్పటిక లింగం, శివ కుటుంబం దర్శించుకున్నారు. అంతకుముందు క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, కెసిఆర్ హయాంలో యాదగిరి క్షేత్రం అద్భుతంగా నిర్మాణం జరిగిందని తూము శ్రవణ్ కుమార్ అన్నారు.

### ఘనంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు రాములు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**రాయికోడ్ :జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాములు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగేష్ ,పాంపాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంగీత హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అనేక సంవత్సరాల పాటు నిబద్ధతతో విద్యాబోధన చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. క్రమశిక్షణ, అంకితభావం, సేవా మనోభావం వారి ప్రత్యేకతలని ప్రశంసించారు. సన్మాన కార్యక్రమంలో రాములుకు శాలువా,పుష్పగుచ్ఛం మరియు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. రాములుకు తన సేవా కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,నల్లంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ గోపాల్,ఉపాధ్యాయ బృందం,సిఆర్పి రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లినట్లే

- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..
- భానూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ



**పటాన్ చెరు, జూన్ 29, (తెలంగాణ వాణి రిపోర్టర్);**
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ.. ప్రజలకు ఇచ్చిన అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. ఆదివారం సాయంత్రం పటాన్ చేరు మండలం భానూరు గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు ప్రవళిక నరేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరచితలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని.. అతి త్వరలో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయ మని అన్నారు. ప్రభుత్వం సహకరించక పోయిన నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుని ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని.. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, సాగర్, శివయ్య, నాగేష్, మధు, రవి, సత్తయ్య, మాణిక్యం, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు



**రాయికల్: జూన్ 29(తెలంగాణ వాణి):**
రాయికల్ మండల వడ్డే లింగాపూర్ సర్పంచ్ బండారి మానస సాయి , రామారావు పల్లె సర్పంచ్ కోటే రాజేందర్,కురమపల్లి సర్పంచ్ మ్యాకల మల్లేష్,వడ్డెర కాలని సర్పంచ్ బోదాసు చంద్ర శేఖర్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో అత్యధిక వరి మొక్కజొన్న కొనుగోలు చేసి రైతుల పక్షాన అండగా నిలిచిన రాష్ట్రం తెలంగాణ. శాంతి యుతంగా కలిసి ఉండి,ప్రజా సేవే లక్ష్యం గా అందరం కలసి పనిచేసి గ్రామాల అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న పనులను నిదర్శనం అన్నారు.పేదల సొంతింటి కల సాకారం చేయటం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు.జగిత్యాలకు అత్యధిక 14పల్లె దవాఖాన లు మంజూరు.విద్య వైద్యం వ్యవసాయం అధిక ప్రాధాన్యత.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు,రాయికల్ మండలం లో నూతనంగా మంజూరైన అంగన్వాడీ భవనాలు త్వరిత గతిన పూర్తి చేయాలి అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారం ,యూనిఫామ్, నాణ్యమైన బోధన అందిస్తున్నాం అన్నారు.అందరూ కలసికట్టుగా గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ దినేష్,టి పి సి సి సెక్రటరీ బండ శంకర్,ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,రవీందర్ రావు, ఏ ఎం సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, సమిండ్ల శ్రీనివాస్,సర్పంచ్ ప్రసాద్,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,ముకేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్రంలో నరేందర్ సత్వాయికి పీహెచ్.డీ.

**పటాన్ చెరు, జూన్ 29, (తెలంగాణ వాణి రిపోర్టర్):**



హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి నరేందర్ సత్వాయి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పారగమ్య సంకుచిత నాళికలలో నాన్-న్యూటోనియన్ ద్రవ ప్రవాహాల గణిత పరిశీలన'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మారుతీ ప్రసాద్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, సంకుచిత ధమనులలో రక్త ప్రవాహ గతి శాస్త్రాన్ని అర్థం చేసుకోవడానికి, హృదయ సంబంధ వ్యాధులపై వాటి ప్రభావాలను తెలుసుకోవడానికి గణిత నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుందని తెలియజేశారు. ఈ పరిశోధన వివిధ నాన్-న్యూటోనియన్ ద్రవ నమూనాలను పరిశీలిస్తుందని, రక్త ప్రవాహ లక్షణాలపై ధమని పారగమ్యత, అయస్కాంత క్షేత్రాలు, ఉష్ణ వికిరణం, నాళ స్థితిస్థాపకత వంటి కారకాల ప్రభావాన్ని విశ్లేషిస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ఆధారంగా హృదయ సంబంధ వ్యాధులపై మెరుగైన అవగాహన కలుగుతుందని, రోగ నిర్ధారణ విశ్లేషణ, చికిత్స ప్రణాళిక, బయోమెడికల్ పరికరాల అభివృద్ధికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని వివరించారు. డాక్టర్ నరేందర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తడ్కల్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గా కాట్రోత్ హరి,

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 29,( తెలంగాణ వాణి ప్రతినిధి )**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గా సోమవారం కాట్రోత్ హరి,బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ పరిధిలోని పరిసర ప్రాంత ప్రజలకు తమ వంతుగా సేవలను అందిస్తానని అన్నారు. బ్యాంక్ విషయంలో ఎటువంటి సందేహాలు ఉన్న,బ్యాంక్కు వచ్చి బ్యాంక్ సిబ్బందిని సంప్రదించాలని అన్నారు.మా బ్యాంక్ వినియోగదారులకు కష్టం కలగనివ్వకుండా సేవలందిస్తామని అన్నారు.బ్యాంక్ లో వ్యవసాయ,పొదుపు సంఘాల,శ్రీనిధి, రుణాలు పొందిన వారు సరియైన సమయంలో ఖాతా పునరుద్ధరణ చేయించుకోవాలని అన్నారు.

## ఎగువ మానేరు ప్రాజెక్టును జీవనాధార ప్రాజెక్టుగా గుర్తించాలి

- తక్షణమే పూడిక మట్టిని తీపించాలి
- కోతకు గురైన ఆప్రాన్ తో పాటు కుడి, ఎడమ కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలి.
- మానేరు పరిరక్షణ కమిటీ డిమాండ్
- ప్రజా పాలన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్‌ను కలసి వినతి పత్రం సమర్పణ



**రాజన్న సిరిసిల్ల/ఎల్లారెడ్డి పేట:జూన్ 29 (తెలంగాణ వాణి)**
రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గల ఎగువ మానేరు ప్రాజెక్టు పరిరక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఎగువ మానేరు ప్రాజెక్టు పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుంటి వేణు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ గుంటి వేణు కో కన్వీనర్ మజార్ చాకలి రవి మార్వాడి సుదర్శన్ లు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థాన్ ఏడవ నిజాం నవాబు 2.2 టీఎంసీల నీటి సామర్థ్యంతో సుమారు రెండు కోట్ల యాభై లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిం చారు.ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు జీవనాధారంగా మారింది.ప్రధానంగా పాల్వం చ వాగు కూడా వెల్లి వాగు వరద నీటితో ఈ ప్రాజెక్టు నిండుతుంది కాలక్రమేనా పర్యవేక్షణ లోపంతో 76 సంవత్సరాలుగా నీటితో పాటు వచ్చి చేరిన మట్టి పూడికతో ప్రాజెక్టు సామర్థ్యం క్రమక్రమేనా తగ్గి 1.4టీఎం సీలకు చేరిందని అలాగే గతంలో వచ్చిన వరద కారణంగా 100 మీటర్ల ప్రాజెక్ట్ లైనింగ్ ఆప్రాన్ దెబ్బతిందని,కుడి,ఎడమ కాలువలను సుమారు 73 కిలోమీటర్ల మేర జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలచే శుభ్ర పరిచి అవ సరం ఉన్న చోట మరమ్మ త్తులు చేపట్టాల్సిన అవసరం ఉందని,3.8కిలోమీటర్ల ప్రాజెక్ట్ ఆనకట్టకు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని ప్రాజెక్ట్ 33 షటర్లకు మరమ్మత్తులు చేయాలని,ప్రాజెక్ట్ లో పూడిక తీసిన ఒండ్రు మట్టిని పరివా హక ప్రాంత రైతులకు ఉచి తంగా పంపిణీ చేయాలని అలాగే మానేరు ప్రాజెక్టు పరిరక్షణ కమిటీని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారి విధులను ప్రకటించాలని కోరుతూ ఎగువ మానేరు మానేరు తీర ప్రాంత రైతుల సంక్షేమం కోసం ఎగువ మానేరు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు కో కన్వీనర్ బుస్స వేణు,బండారి బాల్రెడ్డి ధ్యాప దేవయ్య,కుసుమ విష్ణు,చెన్నమనేని పురుషోత్త మారావు,పంతం రవి,మీసం లక్ష్మణ్ మల్లారెడ్డిపేట నవీన్ బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వినతి పత్రం సమర్పించినట్లుగా తెలిపారు.

## ప్రభుత్వానికి -- ప్రజలకు మధ్య వారధి మీడియా

- జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్, కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాల, జూన్ 29 (తెలంగాణ వాణి ప్రతినిది)**
ప్రజలకు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో మీడియా కీలకమైన వారధిగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలి స్టులకు 2026-28 సంవత్స రానికి నూతన అక్రిడిటేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్ తదితరులు హాజరు కాగా ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని,ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావ డంతో పాటు ప్రభుత్వ సంక్షే మ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.వాస్తవాలను నిష్పాక్షికంగా ప్రజలకు అంది స్తూ సమాజాభివృద్ధికి జర్నలిస్టులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని,వారి సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడు తోందని మంత్రి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు జర్నలి స్టుల విధి నిర్వహ ణలో ఎంతో ఉపయోగపడతాయని, బాధ్యతాయుతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా వారధిగా నిలుస్తోం దన్నారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమ‌శీ అని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వేగంగా,పారదర్శ కంగా చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమన్నారు.జర్నలిస్టులు వాస్తవాలను ధృవీకరించి బాధ్యతాయుతమైన వార్తలను అందించాలని సూచించారు.జిల్లా యంత్రాం గం తరపున మీడియాకు ఎల్లప్పుడూ అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేశారు.

## ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి.. కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్:జూన్ 29 (తెలంగాణ వాణి)**
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారు లను ఆదేశించారు.సోమ వారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో ప్రజావాణి నిర్వహిం చగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,శ్రీనివాస్ రెడ్డి,డీఆర్ఓ స్వామి,వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.ప్రజావాణి కి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 102, కరీంనగర్ నగరపాలికకు 62 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు,ప్రజావాణి దరఖాస్తులను ఆరోహణ క్రమంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హాస్టళ్లలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల వివరా లు,విద్యార్థుల సంఖ్య, గతంలో ప్లాంట్లను మరమ్మత్తు చేసిన ఏజెన్సీల వివరాలతో గూగుల్ షీట్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలి**
సమాజ సేవ,ఆపదలో ఉన్నవారికి సాయం అందించేందుకు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోనే మన జిల్లా సభ్యత్వ నమోదులో ముందు ఉండేలా ఉద్యోగులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

## బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి: ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం, జూన్ 29 (తెలంగాణ వాణి)**
బాలల సంరక్షణ కోసం అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జులై 1 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమం సందర్భంగా సోమవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్లను ఆవిష్కరించారు.తప్పిపోయిన పిల్లలు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, బాల కార్మికులను గుర్తించి రక్షించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.18 ఏళ్లలోపు పిల్లలను హింసించడం, భిక్షాటన చేయించడం, బాల కార్మికులుగా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిసిఆర్బి డిఎస్పి మల్లేష్ స్వామి, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ లెనినా స్వర్ణలత, డీసీపీవో హరి కుమారి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాము, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ నాగరాజు, శాస్త్రి, ఏసుపాదం, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సైదులు, కేవిస్సిఎఫ్ కో ఆర్డినేటర్ రాజేష్, కమిటీ మెంబెర్స్, ఎస్సైలు రమాదేవి, రాంబాబు, రామ్మూర్తి, రవూఫ్, వెంకన్న, సారంగపాణి, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల డిమాండ్ల సాధనకు రిలే నిరాహార దీక్షలు

**న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆందోళనలు చేస్తాం**
**సీఎంఓఏఐ అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్**



**కొత్తగూడెం సింగరేణి, జూన్ 29 (తెలంగాణ వాణి)**
సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సీఎంఓఏఐ కార్పొరేట్ ఆధ్వర్యంలో సోమవార సింగరేణి కార్పొరేట్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా అధికారులు యాజమాన్యానికి పలు డిమాండ్లను వినిపించారు. సింగరేణి అధికారులకు తక్షణమే పే అప్‌గ్రేడేషన్ అమలు చేయాలని, జీతాల అభివృద్ధితో పాటు భత్యాలపై పీఆర్పీ చెల్లింపులను వెంటనే అమలు చేయాలని కోరారు. పారదర్శకమైన, న్యాయమైన పదోన్నతి విధానాన్ని అమలు చేసి అధికారుల కెరీర్ పురోగతికి అవకాశం కల్పించాలని, సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారుల సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మొదటి రోజు దీక్షలో సీఎంఓఏఐ సింగరేణ (ఎస్‌సీసీఎల్) బ్రాంచ్ అధ్యక్షులు టి. లక్ష్మీపతి గౌడ్, సీఎంఓఏఐ కార్పొరేట్ అధ్యక్షులు ఎస్. వెంకటాచారి, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ కె. మాలతి, సీనియర్ అండర్ మేనేజర్ మాలోత్ రాంబాబు, ఈఈ తేజావత్ వీరన్న, సీనియర్ సర్వే ఆఫీసర్ కె. సర్వేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పే అప్‌గ్రేడేషన్ అనేది సింగరేణి అధికారుల అత్యంత కీలకమైన, న్యాయమైన డిమాండ్ అని, దీనిని ఇకపై ఆలస్యం చేయకుండా యాజమాన్యం వెంటనే అమలు చేయాలని కోరారు. పీఆర్పీ చెల్లింపులు, పారదర్శక పదోన్నతులు, అధికారుల సంక్షేమానికి సంబంధించిన అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## ఘనంగా టియుడబ్ల్యుజె (ఐజెయూ) భద్రాచలం డివిజన్ మహాసభ



**భద్రాచలం జూన్ 29 (తెలంగాణ వాణి)**
సోమవారం పట్టణంలోని రాఘవ నిలయం ( రెడ్డి సత్రం) నందు జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె - ఐజెయూ) భద్రాచలం డివిజన్ మహాసభ ఆ యూనియన్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. వి. రమణారెడ్డి,జిల్లా అధ్యక్షులు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్ ల సమక్షంలో విజ్జిగిరి రాజా కిరణ్ సభాక్షతన జరిగింది. అనంతరం యూనియన్ భద్రాచలం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్య రంజిత్ నాయక్, ఉపాధ్యక్షులుగా బండారి మహేష్ యాదవ్, కాటా సత్యం, పందేలపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పరుచూరి రవీంద్రబాబు, సహాయ కార్యదర్శులుగా షేక్ ఖాసిం, పసుపులేటి బాబు, కోశాధికారిగా బొల్లె రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా విజయ్, బోళ్ళ వినోద్, సతీష్, వాకచర్ల శ్రీనివాసరావు, అనిల్, వెంకట్, గోసుల వెంకటేశ్వరరావులు ఎంపికయ్యారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎల్. శ్రీహరి కుమార్ (టీవీ5) , ఉపాధ్యక్షులుగా వెంకటేష్, పాకాల శివగౌడ్, కార్యదర్శిగా జయరాం, సహాయ కార్యదర్శిలుగా కాసబోయిన మోహన్ రావు, జెట్టి రామకృష్ణ, కోశాధికారిగా బాల కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అన్వేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రామ లక్ష్మణ్, జగన్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు, పలువురు ప్రముఖులు, భద్రాచలం డివిజన్ లోని మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ లో యూనియన్ పటిష్టతకు శక్తివంచన లేకుండా కార్యవర్గం కృషి చేయాలని సూచించారు.



## బొత్తలపల్లిలో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్

**హుజూరాబాద్, జూన్ 29,(తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
హుజూరాబాద్ మండలం బొత్తలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షుడు శరత్ కుమార్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట, జూన్ 29 : (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నికైన లెంకలపెల్లి శరత్ కుమార్‌ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ఆయన స్వగృహంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ ఆర్య వైశ్య సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత కుమార్, జవ్వాజి చిరంజీవి, జోడు కుమార్, వొల్లాల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పేట గ్రామపంచాయతీ పరిధిలో బాలసభ



**నాగిరెడ్డి పేట మండలం జూన్ 29:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని గోపాల్పేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ అధ్యక్షతన బాలసభ నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గ్రామాలలో జరిగే బాల్య వివాహాలను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు చెబుతూ... బాల్య వివాహాలను నిర్మూలించి సమాజానికి పాటుపడదామని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గంగాధర్

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 29:( తెలంగాణ వాణి ప్రతినిధి)**



నాగిరెడ్డిపేట మండలం ఎంపీడీవోగా విధులను నిర్వహించి ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రవీణ్ కుమార్ సోమవారం రోజున బదిలీపై వెళ్లగా నాగిరెడ్డిపేట మండల ఎంపీడీవో గా గంగాధర్ బాధ్యతలను స్వీకరించారు . బాధ్యతలను స్వీకరించిన తర్వాత మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించి ప్రజలతో మననలు పొందుతానని తెలిపారు .

## జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ మండల నూతన కమిటీలను ఎన్నుకోవాలి

### జిల్లా మహాసభ అధ్యక్షులు దారా రమేష్

**కొత్తగూడెం, జూన్ 29 (తెలంగాణ వాణి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనిఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ 2026-28 నూతన అధ్యక్షులను ఎన్నుకొని ఆ వ్యక్తుల పేర్లను తనకు పంపించాలని జిల్లా మహాసభ అధ్యక్షులు దారా రమేష్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఎన్నుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణాలలో ఆర్యవైశ్య మహాసభ యొక్క 2026-28 నూతన అధ్యక్షున్ని ఎన్నుకోని,,, ఆ వివరాలు జిల్లా అధ్యక్షులకు తెలియజేయాలని కోరారు. మండల కమిటీల ఎన్నికల సందర్భంగా ఏకగ్రీవం కానీ పక్షంలో జిల్లా ప్రతినిధులచే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తన ప్రకటనలో వివరించారు.

## ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పై మురుగు నీటి ప్రవాహం

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతుండటంతో ప్రధాన రహదారి పై మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో రహదారులన్నీ దుర్వాసన వెదజల్లుతుండగా, ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టిన అధికారులు, నీరు దిగువకు వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగి, రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మురుగునీరు రోడ్డు పై ప్రవహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

### హత్య కేసును ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన నిర్మల్ టౌన్ పోలీసులు

**నిర్మల్, జూన్ 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసును పోలీసులు వేగవంతమైన, శాస్త్రీయ దర్యాప్తు ద్వారా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, నేరానికి సంబంధించిన కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. భైంసా పట్టణానికి చెందిన షేక్ సోహెబ్ (19) గతంలో నిందితుడు అనగందుల సాగర్ వద్ద రూ. 2,000 అప్పుగా తీసుకోవడం, అలాగే చేతి గడియారం (వాచ్) విషయంలో ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో అనగందుల సాగర్, గుండెన విజయ్ కలిసి షేక్ సోహెబ్‌పై కర్ర మరియు బీరు సీసాతో దాడి చేయగా, అతను తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. అనంతరం నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో మృతదేహాన్ని సమీపంలోని బావిలో పడవేశారు. మృతుడి తల్లి సాకేర బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, భౌతిక సాక్ష్యాలు మరియు విచారణలో లభించిన వివరాల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కర్ర, బీరు సీసా, ఒక మోటార్ సైకిల్ (ాS18E0462), ఇద్దరు నిందితుల




మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, దర్యాప్తు అధికారులు మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వ్యక్తిగత విభేదాలు, ఆర్థిక లావాదేవీలు లేదా ఇతర కారణాలతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం తీవ్రమైన నేరమని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా చట్టబద్ధమైన మార్గాలను ఆశ్రయించి పరిష్కరించుకోవాలని, హింసాత్మక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల దీవెనతో సభ విజయవంతం : నల్గొండ డీసీసీ అధ్యక్షుడు

: ప్రజల దీవెనలతో సీఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతమైందని, ఈ సభను విజయవంతం చేసిన నల్గొండ జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం స్థానిక యాదవ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ఆదరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మరోసారి రుజువైందన్నారు. దీంతో ప్రతిపక్షాలు దిక్కుతోచక అసత్య ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ సభకు భారీగా హాజరైన నల్గొండ మహిళా సోదరీమణుల ఆకాంక్ష మేరకు సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా నిలబడ్డారని అన్నారు. దేశంలోనే ఆదర్శ పాలన అందిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరోసారి తెలంగాణ ప్రజలు ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు.
పదేళ్ల కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లాకు చేకూరిన ప్రయోజనం శూన్యమని, అయితే గత రెండున్నరేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్, నెల్లికల్, కిష్టరాంపల్లి రిజర్వాయర్, బ్రాహ్మణవెల్లంల, చర్లగూడెం రిజర్వాయర్‌లను పూర్తిచేయకుండా నల్గొండ రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం వంచించిందని ఆరోపించారు. ఇప్పుడు అదే పార్టీ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరమన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులను రాజులను చేస్తామని సీఎం హామీ ఇవ్వడం పై ఆయనకు ధన్యవాదాలు



తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలో చెప్పలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్, ఎండీ ముంతాజ్ అలీ, మేకల రాజేందర్ రెడ్డి, దామనూరి అశోక్, చర్లపల్లి గౌతం, పగిళ్ల రాజు, వేముల గోపీనాథ్, వెంకటరత్నం, గుర్రం కోటేష్, ఎండీ అజీజ్, సయ్యద్ నాగుల్, గణేష్ పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన్నే కాంగ్రెస్ పార్టీ : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



గాంధారి : కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి, వారికి ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన పంచాయతీ కార్యాలయాలతో పాటు గాంధారిలో మహిళా సమాఖ్య భవనాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి వారికి ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు సాగుతోందన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని ప్రజలు దృష్టిలో ఉంచుకొని, అభివృద్ధి చేస్తున్న వారి పక్షాన నిలవాలని సూచించారు. గాంధారిలోని పోచమ్మ రేవు బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.90 కోట్లు మంజూరు చేయించడంతో పాటు పనులు కూడా పూర్తయ్యాయని అన్నారు. ప్రజలు, రైతులు, అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

నకిరేకల్ : పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సోమవారం కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టు నుంచి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదేళ్లలో ఒక్క పేద కుటుంబానికీ రేషన్ కార్డులు అందలేదని, ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తున్నామని గుర్తు చేశారు.
పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని ఉద్దేశంతో రూ. 5 లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకే ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వం దాచుకోవడం, దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుంటే ఓర్చుకోలేక అనవసర రాద్ధాంతం



చేస్తున్నారని మండిపడ్డారు. నకిరేకల్ నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి వారి ఇబ్బందులను తొలగించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర రామాలయాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం

మధిర : మధిర మున్సిపాలిటీ మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు చేపట్టేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. సోమవారం ఆయన సతీమణి నందినితో కలిసి రామాలయాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు జనార్ధనాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, భక్తులు, వర్తక, వ్యాపార వర్గాల ప్రముఖులు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. ప్రాచీన, మహిమాన్విత ఆలయంగా పేరొందిన సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయానికి ఉన్న భూమి, చేపట్టవలసిన అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై వైఖానస ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి, అవసరమైన మేరకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఆయన పరోక్షంగా వెల్లడించారు. ఆలయానికి ఆనుకుని ఉన్న కళ్యాణ మండపం పరిసర ప్రాంతంలోని ఖాళీ భూమికి చెందిన వర్తక, వ్యాపార వర్గాల ప్రముఖులు ఆ భూమిని ఆలయానికి దానంగా ఇవ్వడం లేదా ప్రత్యామ్నాయంగా భూమిని సేకరించడం ద్వారానే రామాలయ అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానిక అర్చకులు, ముఖ్య నాయకులు పేర్కొనడం గమనార్హం. పట్టణంలోని ప్రాచీన ఆలయాల్లో రామాలయంతో పాటు శ్రీ మృత్యుంజయస్వామి ఆలయ అభివృద్ధికి కూడా డిప్యూటీ సీఎం గతంలోనే హామీ ఇచ్చిన నేపథ్యంలో, మరోసారి ఈ విషయాన్ని మృత్యుంజయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలు తన దృష్టిలోనే ఉన్నాయని డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఆలయాల అభివృద్ధికి సంబంధించి ఆగమ శాస్త్ర పండితుల సలహాలు, ప్రతిపాదనలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## నైపుణ్య శిక్షణతోనే ఉద్యోగ అవకాశాలు సాధ్యం

ఆసిఫాబాద్ : నైపుణ్య శిక్షణతోనే మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు నిర్వహించనున్న ఉచిత నైపుణ్య శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌కు బయలుదేరిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అందిస్తున్న శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివాసీ మండలాలైన జైనూర్, సిర్పూర్, లింగాపూర్, తిర్యాని, కేరమెరి మండలాలకు చెందిన 45 మంది అభ్యర్థులు శిక్షణకు ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, బీఎల్‌వోలతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు 90 శాతం ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించాలని, బీఎల్‌వో యాప్‌లో వివరాలను నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. టీ-ఫైబర్ పనుల్లో భాగంగా మండలాల్లో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత డివిజన్లకు వెంటనే నివేదికలు సమర్పించాలని సూచించారు.

## ఉద్యోగ మహిళల రక్షణే లక్ష్యం.. సమన్వయకర్త చైతన్య

కోదాడ : పనిచేసే ప్రతి మహిళకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించడమే పని ప్రదేశాల్లో మహిళల పై లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013 ప్రధాన ఉద్దేశమని మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త చైతన్య అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కోదాడ పట్టణంలోని మురళీకృష్ణ ధాబాలో మహిళలకు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ మహిళలు తాము పనిచేసే ప్రతి చోట భయం, ఒత్తిడి, వేధింపులు లేకుండా విధులు నిర్వహించే హక్కు కలిగి ఉన్నారని చెప్పారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు మౌనంగా బాధపడకుండా, చట్టం కల్పించిన హక్కులను వినియోగించుకుని ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి కార్యాలయం, సంస్థలో ఫిర్యాదుల పరిష్కారానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తప్పనిసరి అని తెలిపారు. ఆ కమిటీ వివరాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫిర్యాదుల నమోదు వేదికలో నమోదు చేయాలని సూచించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com